# GOVT.DEGREE COLLEGE, UTNOOR-388

## DEPARTMENT OF TELUGU

### STUDY PROJECTS



**Submitted By**

Name of the Student : K. Karthik Kumar, P. Anitha, U. Shivashankara Varaprasad, M. Dinesh

Class : B.A.

Academic Year : 2021 - 22

Name of Project : Telangana Kavulu.

Principal
Govt.Degree College
Utnoor-504311,Dist:Adilabad

Scanned with OKEN Scanner

# తెలంగాణ కవులు మేధావులు

## కాళోజి నారాయణరావు (1914-2002)

ఈయన అసలు పేరు రఘువీర్ నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రాం రాజ కాళోజి నారాయణరావు. కర్ణాటకలోని బీజాపూర్ జిల్లా రట్టిహళ్ళిలో జన్మించి వరంగల్ జిల్లాలోని మడికొండలో స్థిరపడ్డారు. తెలంగాణ భాష-యాస పరిరక్షణ కోసం పాటుపడిన మహానాయకుడు. చారిత్రక కారణాల వలన ఆంధ్ర తెలుగు భాష పైన ఉర్దూ ప్రభావం ఉంటుందని చెప్పారు. ప్రతి 24 కి.మీ. లకు భాష మారుతూ ఉంటుందని చెప్పారు. ఆంధ్ర తెలుగు మాత్రమే ప్రామాణిక భాష అనే వాదనను తిరస్కరించారు. 'వైతాళిక సమితి' అనే సాహితీ సంస్థను స్థాపించారు.

### కాళోజి రచనలు :⇒

⇒ నా గొడవ: ఇది ఉర్దూ మరియు మరాఠీ కవితల అనువాదము.

⇒ తుది విజయం మనది నిజం

⇒ తెలంగాణ ఉద్యమ కవితలు

⇒ ఇది నా గొడవ! ఇది కాళోజి స్వీయ చరిత

⇒ జీవనగీత: ఇది ఖలీల్ జిబ్రాన్ రాసిన The prophet కు అనువాదం

⇒ పార్థివ వ్యయం

⇒ నా భారతదేశం యాత్ర

⇒ కాళోజి కథలు: ఇందులో మానవి నయం, తెలియక ప్రేమ - తెలిసి ద్వేషం మరియు విభూతి - పేస్ పౌడర్ అనబడే కథలు ఉన్నాయి.

కాళోజి యొక్క సుప్రసిద్ధ వాక్యాలు :→

⇒ అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదని సకిలించు ఆంధ్రుడా చావవేందుకురా? [మాతృ భాష ప్రాధాన్యతను తెలియజేస్తూ]

⇒ అక్షర రూపం దాల్చిన సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక [సాహిత్యం చైతన్యానికి నాంది పలకాలని తెలియజేస్తూ]

⇒ పుట్టుక నీది, చావు నీది. బతుకంతా దేశానిది
[జయప్రకాశ్ నారాయణ్ మరణం గురించి]

⇒ పెట్టుకొనే టోపి కాదు. పెట్టిన టోపిని చూడు
[రాజకీయ నాయకుల చేసే మోసాల గురించి]

⇒ మన కొంపలార్చిన, మనల్ని చంపజూసిన మానవ అధములను, మండలాధీశులను కాలంబు రాగానే కాటేసి తీరాలె. [భైరాన్ పల్లలో నిజాం మరియు రజాకార్ల దురాగతాల గురించి]

⇒ అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి

⇒ మంచిమాటలు ఎవరో చెప్పిన మనవాడు చెప్పిన వినాలి [తన పైన ఎవరి భావజాల ప్రభావముందనే ప్రశ్నను జవాబునిస్తూ]

⇒ దోపిడి చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతాం..., ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణం తోనే పాతర వేస్తాం.

⇒ వీర తెలంగాణ నాది, వేరు తెలంగాణ నాది, వేరై కూడ తెలంగాణ నాది....

కాళోజీని కేంద్రప్రభుత్వం పద్మభూషణ్‌తో సత్కరించింది
తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జన్మదినమైన సెప్టెంబర్ 9వ
తేదీని తెలంగాణ భాష దినోత్సవంగా ప్రకటించింది. సాహిత్య
రంగంలో విశేషకృషి చేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం
ప్రతియేటా 'కాళోజీ పురస్కారం' అందజేస్తుంది.



కాళోజీ నారాయణ రావు

Scanned with OKEN Scanner

## దాశరథి కృష్ణమాచార్యులు (1925-1987)

తెలంగాణ అభ్యుదయ కవుల్లో అత్యంత గొప్పవాడు మరియు కళాప్రపూర్ణ బిరుదాంకితుడు దాశరథి కృష్ణమాచార్యులు. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలోని చిన్న గూడూరు ఈయన స్వస్థలం. నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలుకెళ్ళారు. ఈ జైలులోనే వట్టికోట ఆళ్వారు స్వామితో పరిచయం ఏర్పడింది. 1947 లో నిజామాబాద్ జైలు గోడలపైన బొగ్గుతో వ్రాసిన కవిత-

'ఓ నిజాము పిశాచమా కానరాదు.
నిన్ను బోలిన రాజు మాకెన్నడేని
తీగలను తెంపి అగ్నిలో దింపినావు
నా తెలంగాణ కోటి రతనాల వీణ'

మరొక కవితలో నిజాం గురించి...

"నిజాం రాజు జన్మజన్మల బూజు. దగాకోరు బడాచోరు.....
దిగిపోవోయ్. తెగిపోవోయ్."

"నిజాం రాజు జన్మజన్మల బూజు, పగాకోరు బడాచోర్....
ఆరిపోవాలోయ్, తెగిపోవాలోయ్"

1953 లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించారు.
1977-1983 మధ్య ఆంధ్రప్రదేశ్ కు ఆస్థాన కవిగా కొనసాగారు. 1983 లో NTR ప్రభుత్వం కృష్ణమాచార్యులను తొలగించి ఆ పదవిని శాశ్వతంగా రద్దు చేసింది (శ్రీమతి ఇందిరా గాంధీ దాశరథి కృష్ణమాచార్యులను జాతీయోద్యమ రథసారథిగా గుర్తించి సన్మానించారు.
కవిసింహం, అభ్యుదయ కవితా చక్రవర్తి, ఆంధ్ర కవితా సారథి అనే బిరుదులున్నాయి.

దాశరథి కృష్ణమాచార్యుల యొక్క రచనలు:-

⇒ అగ్నిధార [ప్రజ్ఞా కోటి అభ్యుదయానికి అంకితం]

⇒ తిమిరంతో సమరం (దీనికి 1974 లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డ్ వచ్చింది)

⇒ యాత్ర స్మృతి (స్వీయ చరిత్ర

⇒ పునర్నవం.

⇒ మార్పు – నా తీర్పు

⇒ ధ్వజమెత్తిన ప్రజ

⇒ గాలిబ్ గీతాలు (మీర్జాగాలిబ్ ఉర్దూ కవితలు తెలుగులో అనువాదం)

⇒ ఈయన రచించిన 'ఆ చల్లని సముద్ర గర్భము" అనే గేయము ఎంతో ప్రాచుర్యం పొందింది.

సింగిరెడ్డి నారాయణ రెడ్డి – సినారె (1931–2017)

ప్రస్తుత సిరిసిల్ల జిల్లా హనుమాజిపేట వాస్తవ్యులు.

పద్మభూషణ్ గౌరవాన్ని పొంది అనేక సంస్థలకు సేవలందించారు.

1981–1985 : ఆంధ్ర ప్రదేశ్ అధికారభాషా సంఘం అధ్యక్షులు.

1985–1989 : అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్-చాన్సలర్

1989–1992 : పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్సలర్

1993–2017 : ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు.
(తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తరువాత దీనికి తెలంగాణ సారస్వత పరిషత్ గా పేరు మార్చారు)

1997–2003 : రాజ్యసభ సభ్యులు.



సి. నారాయణ రెడ్డి

డాక్టర్ సి.నా.రె అనేక గ్రంథాలతో పాటుగా సినిమా పాటలు రచించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి :-

* నవ్వని పువ్వు (తొలి రచన)
* ప్రహ్లాద చరిత్ర
* నాగార్జున సాగరం
* కర్పూర వసంతరాయలు
* జలపాతం
* అజంత సుందరి
* దివ్వెల మువ్వలు
* కలం సాక్షి
* మంటలు - మానవుడు (దీనికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది)
* విశ్వంభర (ఈ పుస్తకానికి 1988-89వ సంవత్సరానికి గాను జ్ఞానపీఠ అవార్డు లభించింది. ఇంతవరకు తెలుగు సాహిత్యానికి గాను సి.నా.రె. తో పాటుగా మరో ఇద్దరికి మాత్రమే జ్ఞానపీఠ్. లభించింది 1970-71వ సంవత్సరములో విశ్వనాథ సత్యనారయణ రాసిన రామ



ఆచార్య కొత్తపల్లి జయశంకర్

కలువ వృక్షమునకు మరియు 2012-13 లో రావూరి భరద్వాజ సినిమారంగం పైన వ్రాసిన పాకుడురాళ్ళకు జ్ఞానపీఠ్ లభించింది)

* ఆచార్య కొత్తపల్లి జయశంకర్

(6 ఆగస్టు. 1934 - 21 జూన్ 2011)

తెలంగాణ సిద్ధాంతకర్తగా కీర్తించబడిన కొత్తపల్లి జయశంకర్ వరంగల్ జిల్లా అక్కంపేట లో మహాలక్ష్మి మరియు లక్ష్మీకాంతరావు దంపతులకు జన్మించారు. ఈయన ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ. తన జీవితాన్ని తెలంగాణ కోసం సమర్పించిన గొప్ప మహానీయుడు. విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమాల్లో కీలకంగా పాల్గొన్నారు. వరంగల్ లో ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లోనే 1952 ముల్కీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. బెనారస్ హిందు యూనివర్సిటీ (BHU) నుండి ఎకనామిక్స్ లో M.A. మరియు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ph.d పూర్తి చేసారు. వరంగల్ లోని చందాకాంతయ్య మెమోరియల్ కాలేజిలో

ప్రిన్సిపాల్ గా కొంత కాలము పనిచేసారు. 1982-1991 మధ్యకాలంలో CIEFL (Central Institute for English and foreign languages) ప్రస్తుత EFLU (English and foreign languages university) లో రిజిస్ట్రార్ గాను 1991-1994 మధ్యలో కాకతీయ యూనివర్సిటీ వైస్-చాన్సలర్ గా పనిచేసారు. సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ మరియు తెలంగాణ అభివృద్ధి సంఘము అనే సంస్థలను స్థాపించారు.

రచనలు:-

* తెలంగాణ రాష్ట్రం - ఒక డిమాండ్
* తల్లడిల్లుతున్న తెలంగాణ
* తెలంగాణ రాష్ట్రం పై వ్యక్తుల అంగీకారం - నిజానిజాలు
* వొడువని ముచ్చట - ఇది ఆచా. జయశంకర్ జీవిత చరిత్ర. దీనిని కొంపల్లి వెంకట్‌గౌడ్ రాసారు.